# ప్రేమలేఖ పర్యవసానం

భారతీ.....!

మొన్నటిలో బాసైన నీ మూడుతరాలకూ ఇది జవాబు

డాబామీద ' చల్లని పాలసంద్రంలాటి వెన్నెలలో, మెత్తటి పక్కమీద వెల్లకిలా పడుకుని నీ లేఖ మరోసారి చదువుకున్నాను.

నీ కాశ్చర్యం కదూ.! ఎలా చదివాననీ?

అమావాస్య రాత్రిలో ప్రేయసి కళ్ళల్లోని కాంతుల్నీ, సూర్యరశ్మికి ముడుచుకున్న కలువలలోని పుప్పొడి ఆరాటాన్ని చూడగల నేను-నీ లేఖ ఆ తెల్లని వెన్నెల్లో హాయిగా చదువుకున్నాను

జవాబు వ్రాయి, అంది అంతరాత్మ

సాయంత్రం షికారు కెళ్ళొస్తుంటే, రోడ్డు ప్రక్క తోట్లో మల్లెపూలు నన్ను జూచి పరిహసించినై.

నాకు కోపమొచ్చింది ఎందుకురాదు ? అవి ఇప్పుడు విచారపడుతున్నాయ్, నా ఒంటరి పక్కమీద నలిగిపోతూ.

ఇంక భావాలు రావడం లేదు

వ్రాస్తూ, వ్రాస్తూండగా ప్రకృతి నన్ను నిద్రబుచ్చింది. నా కలం 'భారతీ' అని వ్రాసి, ఆగిపోయింది. ఆ 'భా' లో ఎంత అంద ముంది భారతీ ! మామిడాకు కొస నుండి జారిపోతున్న హిమబిందువు గుర్తురాదూ." ఆ నిద్రలో నా కలలో, మనుషులను కప్పేస్తున్న మబ్బులు, పట్టపగలు జేసే లైట్లు, బృందగీతాల మధ్య ప్రేయసి, దూరాన కోరగా జూస్తున్న విలన్.. వీళ్ళెవరూ లేరు

జాబిల్లి కలువకన్యకేవో ఆశలు రేకెత్తించి ఆమె చేయిపట్టుకొని, తన లోకానికి లాక్కుపోతున్నాడు. కలువకన్యకళ్లు అతని దేవకాంతిలో మిలమిల మెరుస్తూ, కోర్కెలతో అతని కళ్ళల్లోనికి చూస్తున్నయ్.

ప్రశాంతమైన ఓ పర్ణకుటీరం నిశ్శబ్దానికి జోలపాడే సెలయేటి శబ్దం మధ్య మధ్య హరిణాల పరుగులు, వీటి మధ్య ఎంతసేపు వెన్నెలను త్రాగేశాం మనిద్దరం. మనం ఒకరిలో ఒకరం కలిసిపోయినప్పుడు-సెలయేటి నీటితో మాట్లాడినవి నీ చీర కుచ్చెళ్లు - తరువాత ఆ తడికి తెల్లయిసుక అంటుకుంది, మనకు గుర్తుగా.

ఉన్నట్లుండి నేనో పుష్పాన్నయిపోయాను నీ కళ్లు వెదుకుతున్నాయి, నేనెక్కడా అని.

మకరందం గ్రోలుదామని ఓ తుమ్మెద వేగంగా వచ్చిపడింది, నా మీద.

నాకు మెళకువ—

ఒకప్పుడు 'దేవదాసు', 'లైలామజ్ను', 'అనార్కలీ', లాటి ప్రేమపుస్తకాలు చదివి ఏదో తొలిచూపు ప్రేమను ఆధారంగా చేసుకొని, యీ కవులు పుస్తకాలు నింపారనుకున్నా, కాని మన ప్రథమ దివసము తరువాత వియోగము చెప్పింది మర్మం.

రాత్రి సగం వ్రాసి వదిలేశాను లేఖ పగలు వ్రాయలేదు.

తెల్లవారి సంఘంలో పడ్డాను. నీ లేఖలో సంఘం గురించి వ్రాశావు కదూ !

సంఘం గురించి నాకు పెద్ద అభిప్రాయం లేదు విమర్శించడం తేలికే సంఘాన్ని చాలా మంది ప్రేమికులు తిడతా రెందుకంటే, వాళ్లి మధ్య అగాధం కల్పించిందని

## "సుధ"

కల్పించాలి ఆ అగాధమే లేకపోతే యింత విలువైన ప్రేమకు విలువే ఉండదు

ఒక వేళ సంఘం యీ ప్రేమికుల్నందర్నీ కూర్చోబెట్టి కలిపేస్తే-ప్రపంచంలో వదిలేస్తే—

ఏమి చేయాలో తోచని స్థితి;

ప్రేయసి గురించి భావాలులేని మనస్సు;

అందమంటే తమ చేతిలో ఆడే ఏదో వస్తువు అంతవరకే వాళ్ళ బుద్ధి ప్రకాశిస్తుంది ఎందుకంటే తమకు కావలసిన అందం, కామపు ప్రేమ వాళ్ల చేతిలో వలుగుతోందిగా! అనుకూల పరిస్థితులు

చీకటిలేందే నక్షత్రాలకు ప్రకాశమొస్తుందా ?

వియోగం లేందే ప్రేమకు విలువెలా ఉంటుంది?

"రాధ కడవపట్టుకొని యమున ఒడ్డున కూర్చుంది ఆ లేతవెన్నెలనే ఆమె కళ్లు భరించలేకపోతున్నాయి అలలుగా వచ్చే మలయ మారుతం ఆమె శరీరాన్ని గిలిగింతలు పెట్టి-చాలక చీరకొంగును కొంత దూరం ఉండగా తీసుకుపోయి వదిలేస్తున్నది నేలమీది ఎర్రటి గడ్డిపూలు ఆమె పాదాలకు పారాణి పూస్తున్నవి.

ప్రకృతికే పాఠాలు నేర్పే సౌందర్యం. రాధను చూచి, చంద్రుడెందుకో నవ్వుకుంటున్నాడు ఎందుకామె కళ్లు విచారంగా వున్నాయ్ ? అది విచారమేనా.? ఎదురు చూపై ఉండవచ్చు

చల్లని వెన్నెల తెలుపు నదితో నేస్తంగా కలిపి, గులకరాళ్లమీదుగా పడి ప్రవహిస్తున్నది తళతళ మెరసే అలలగలగలలు. ప్రియుడి చూపులకై వేచే ప్రియురాలులా ఏమాత్రం గాలి వీచినా, రాలిపోతామనే పూలు ఈ ప్రకృతి పులకరింతను భరించలేకున్న రాధమనస్సులో మురళితో కొంటె కృష్ణుడు దరహాం రేకెత్తిస్తున్నాడు !"

నాలుగురోడ్ల సెంటరులో ఇటువంటి రాధ పటం పెద్దదికట్ట బిస్కెట్ కంపెనీవాళ్లు అడ్వర్టైజ్ మెంటుగా ఉపయోగించుకుంటున్నారు

నువ్వురావడం లేదూ ,ప్రజలంటే.

ప్రొద్దున ఓ పాత పుస్తకం కోసం షెల్ఫులో వెదుకుతున్నాను. అందులోనుంచి నా కాలేజీ కాగితాల పాత ఫైల్ క్రింద పడిపోయింది చిందర వందరైపోయిన కాగితాలు సర్దుతుంటే నామనస్సెందుకో ఝల్లుమంది మొదటిరోజులో నా హృదయాన్ని దొంగిలించిన వారికి వ్రాసిన ప్రేమలేఖది

"భారతీ ! నీ చిరునవ్వులో ఎంత శిల్పం దాగి ఉందో తెలిసికోలేక పోతున్నాను ,నీ నవ యౌవన సౌందర్యాగ్నికి నన్ను ఆజ్యాన్నివి కానివ్వు!" అందులో మాటలు

అప్పుడు ఫలితం తెలియకుండా ఊహలతో వ్రాసిన లేఖ, ఇప్పుడు—ఎంత తేడా యీ చూపులకు,' సిగరెట్ నా వ్రేలిని కాల్చి మళ్లీ నన్నీలోకానికి తీసికొచ్చేవరకూ—ఆ రోజులు తల్చుకున్నాను

యుగయుగాలనుంచి వస్తున్న ఆచారంగా చీకటి పడింది చంద్రుడు చక్రవర్తయాడు క్రిందటి రాత్రిలాగా డాబామీద కూర్చుని, తక్కిన లేఖ వ్రాయడం మొదలు పెట్టాను, కలం సాగడంలేదు. డాబామీద నుండి చూస్తుంటే, దూరంగా మన మొదటి రాత్రి సంకేత స్థలం 'గార్డెన్‌లోని సరస్సు అంచుదగ్గరి మామిడిచెట్టు కనబడుతున్నది

ఆ రాత్రిని మన జీవితంలో మరవ

(49-వ పేజీ చూడండి)

ఇచ్చుట తగదు. అంతేకాదు. పరమ దరిద్రుడనైన నాకు అంగీకరించుటకు సమ్మతముగాకున్నది. దాని వలన నా దారిద్ర్యము మరింత ఎక్కువ అగునని భయముకలుగుచున్నది" అని వినయపూర్వకముగా పలికెను.

అనవేమారెడ్డి మారుమాటాడక ఆ కవిచంద్రునికి పదివేల బంగారు నాణెములు, విలువైన చీనిచీనాంబరములు, అనేక మణిమయాభరణములు ఇచ్చి మిక్కిలి సత్కారము చేసెను. కొలువులోనివారు కవి చమత్కారమును మిక్కిలి కొనియాడిరి. నాటినుండి కవి దారిద్ర్య బాధ తొలగిపోయెను, అనవేమారెడ్డి. దానపరత్వము చరిత్రలో నిలచిపోయెను. ★

(శ్రీనాథుని గూర్చిన చాటువులు ఆధారం)

## సెట్టి శకునం

(47-వ పేజీ తరువాయి)

చంకలలోని రెండు పిల్లిపిల్లల్ని చూపించేసరికి రెండూ ఒక్కసారి గోపాలాచార్యులు చంకల్లోనించి 'మ్యావ్' మన్నాయి. ఇంక సెట్టి వుండలేకపోయి, "ఆచార్యులు! యీ సెట్టిప్రాణానికి నీవొక్కడవు చాలవు? నీతోడు ఆ రెండు పిల్లులు కూడా ఎందుకూ! నాదేం అంతగట్టి ప్రాణమా?" అని అనేసి యింట్లోకి పోయి, తలుపేసుకు పడుకున్నాడు. రాత్రి నిద్దర్లేదేమో కొంచెం పొద్దెక్కేవరకు లేవలేకపోయాడు. నిద్ర మొహంనుంచే మంచానికి ఇరుప్రక్కల ఇద్దరు పోలీసులు సిద్ధం! గురువారం, గోపిసెట్టి కోర్టుకు హాజరు కాకపోవుటచేత, కోర్టుధిక్కరణ నేరంతో, పోలీసులు కోర్టుకు హాజరు పెట్టడానికి సిద్ధమయ్యారు. పోతేపోయింది, ఈ పోలీసువాళ్లతో పోతేనే నయం! లేకపోతే ప్రాణానికే ముప్పులావుందని కోర్టుకు హాజరైనాడు. కేసుకు రెండు నెలలు, కోర్టుకు రానందుకు ఒక్కనెల శిక్షపడింది సెట్టికి. శకున ఫలితం వూరికే పోతుందా? అందుకే మనవాళ్లు మంచిశకునం చూసుకొని బయలుదేర మన్నారు. ★

## ప్రేమలేఖ పర్యవసానం

(10-వ పేజీ తరువాయి)

గలమా. ?

ఎందుకు ప్రయత్నించడం.. ?

నీ కళ్లలో, పెదవుల్లో, ముక్కు కొనలో, అంతటా శిల్పాన్ని చూచి, ఆస్వాదిస్తూ, ఆనందిస్తూ, ఈ ప్రపంచంతో, ప్రకృతితో కట్లు తెంపుకొని, విడని కౌగలితో తేలిపోదామనుకున్న క్షణం కదూ. !! వెదుకుతున్నాగాదైనను.., ఆ క్షణం తల్చుకుంటే నా హృదయమాగడంలేదు. నేనిక వ్రాయలేను. వెళుతున్నా, మావిడాకులనీడలుపడే, ఆ తెల్లయిసుకమీద నీ గుర్తులేమైనా వుంటాయేమో..,

ఆ సరస్సులో నీ ప్రతిబింబం కనబడుతుందేమో .!,

ఆశగా వెదుకుతున్నాను.

నీ,

........ .........

"బాగుందా జానకీ! దాన్ని పత్రికలో లేఖల పోటీకి పంపిద్దామనుకొంటున్నాను." కుర్చీలో కూర్చొని లేఖ చదువుతున్న జానకితో అప్పుడే ఆఫీసునుండి వచ్చి, టై ఊడదీస్తున్న కృష్ణమూర్తి అన్నాడు.

అనుమానంతో మలినమైన అర్ధాంగి జానకి హృదయం, అనురాగంతో నిండి, ఒక నిట్టూర్పు విడిచింది. ★

## స్వోత్కర్ష కాదు...

(8-వ పేజీ తరువాయి)

ఆడంగితనమూ మాయమై, మహాపురుషులకు మాత్రమే ఉచితమైన తేజస్ఫూర్తి-రాజ శివి నెలకొన్నవి.

బృహన్నల - ఉహు - అర్జునుడు రథం అధిరోహించి, గాండీవం యెక్కుపెట్టి ఒక్కసారి శింజినీ టంకారం చేసినాడు. ఆ ధ్వనికి దిక్కులు దద్దరిల్లటమే కాకుండా స్వయంగా నేనే మూర్ఛపోయినాను!

మూర్ఛనుండి తేరుకొని మెల్లగా లేచి అర్జునునికి భక్తి గౌరవాలతో వంగి నమస్కరించినాను.

ఆయన నాగుబాము వలె శత్రుసేనలోనికి చొచ్చుకొనిపోయినాడు.

స్వోత్కర్ష కాదుగాని, నేనెంతటి అదృష్టవంతుడను కాకపోతే - అంతటి మహావీరునికి సాక్షాత్తు ఇంద్రసుతుడైన అర్జునునికి సారథిని కాగలిగిన ధన్యత నాకు కలుగుతుంది! నేనే పాటి వీరుడను! స్వయంగా విల్లుపట్టి యుద్ధం చేయకపోయినా, ఆ మహాసేనామధ్యంలో పగ్గాలు చేతబట్టి-ఆ ప్రచండయోధుని భావము కనిపెట్టి - చిత్రవిచిత్రగతులలో అశ్వములను నడిపించుటలో కూడ ఎంతటి మనస్థైర్యము - నేర్పరితనము కావలె మరి! ★

కొక్కోకశాస్త్రము - పుస్తకం రు. 5/-
మీ అభిమానసినీతారలు, నాయకులు, దేవుళ్లు.
20 ఫోటోలు రు 2/- 100 ఫోటోలు రు. 8/-
PARADISE AGENCY, Choolai, Madras.

## బుడుగు టపా

(5-వ పేజీ తరువాయి)

తప్పకుండా వస్తావుకదూ ?

దంతుర్తి సుజాత (హైదరాబాద్)

నేనైతే ఒక్కడూ రావచ్చుకాని, బాబాయిని రానీదుగదా బామ్మ. అదీ వస్తానూ అంటుంది వాడితో. బామ్మ వస్తే నాన్నని సాయంరమ్మంటుంది. అప్పుడేమో అమ్మ నేనూ వస్తానూ అంటుంది. అప్పుడేమో రైల్లో అందరికీ ప్రెవేటు చెప్పడానికి (లాపోతే చోటు యియ్యరుగా) లావుపాటి పక్కింటి పిన్నిగారుని పట్రావాలిగదా. అప్పుడదేమో పురేయి లావుపాటి పిన్నిగారు ముగుడూ సువ్వొక్కడూ ఇక్కడెందుకూ, మరేమోనూ నాతో వచ్చెయి సుజాతావాళు పిల్చారూ దామ్మదా, అని వాణ్ణి రైల్లో పెళేస్తుంది. అప్పుడు మేం అంధరం వచేస్తే మీ బామ మా బామ్మ కలిసి నాకు ప్రెవేటు చెప్పేస్తారుగదా. కాని ఓటి బేధ్రాబంఉంది. మేం అంధరం వసే మళ్ళీ మళో తియ్యక్కల్లేదు మీ ఊళ్లో. ఇందాకళ మళోలాగే మీ యింట్లో మేం కూచుంటాంగా. అప్పుడు లావు పాటి పక్కింటి పిన్నిగారు బోల్డు చోటు లాక్కుంటుందనుకో. అప్పుడు బాబాయి తలకాయి ఎగ్గిరి పోతుంది. అప్పుడు బాబాయికి కోపంవచ్చి నన్ను ఎందుకురా పిలిచావు అంటాడు. ఎలా. ఎలా అంటే ఏం చెప్పానో నాకే తెలీటంలేదు అదీ సంగతి. ఈ రాసిపెట్టుతున్నవాడు మళ్లీ చదవమన్నా చదవడు. ★